TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ మంజీరా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

తెలంగాణ మంజీరా

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

98496 38320

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 3 గురువారం, సెప్టెంబర్, 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 119 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రైతులు, ఉపాధ్యాయులపై డీఎంకే పెట్టిన కేసులను ఎత్తివేస్తున్నాం అసెంబ్లీలో సీఎం ప్రకటన

తమిళనాడు లో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం) కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీ లో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. 2021 మే నుంచి 2026 మధ్య కాలంలో ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం..

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

సీఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కేటీఆర్

- ఎటు చూసినా విధ్వంసం, వికృతం
- జలద్రోహం చేస్తున్న జలగల పాలన
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు

నేపాల్‌లో భారీ వర్షాలు, వరదలు.. ఉప్పొంగుతున్న నదులు..!

హిమాలయ దేశం నేపాల్ ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా ఉండటంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దాంతో పలు ప్రధాన నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరస్థాయికి చేరువయ్యాయి. ఈ నేపథ్యంలో అధికారులు దేశంలోని మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు వరద హెచ్చరికలు జారీచేశారు. ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.నేపాల్ హైడ్రాలజీ అండ్ మెటియరాలజీ విభాగం ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటలప్పటికి మూడు ప్రధాన నదుల్లో నీటిమట్టాలు హెచ్చరిక స్థాయిని దాటాయి.

రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు.

నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు.

మిగతా 2 లో

టీజీఎస్ఆర్టీసీలో 1500 కండక్టర్ పోస్టుల భర్తీ:

- 1000 రోజుల పాలనలో టీజీఎస్ఆర్టీసీ సాధించిన ప్రగతిని వివరించిన ప్రభుత్వం
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.12,167 కోట్ల ఆర్థిక ప్రయోజనం
- సంస్థలోకి 2,932 కొత్త బస్సులు.. ఎలక్ట్రిక్ వాహనాలకు పెద్దపీట
- ఉద్యోగులకు రెండు పీఆర్సీలు, ఐదు డీఏలు.. 4,538 పోస్టుల భర్తీకి చర్యలు
- ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేసిన మంత్రి పొన్నం

తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా రవాణా శాఖ, టీజీఎస్ఆర్టీసీ సాధించిన ప్రగతిని ప్రభుత్వం వెల్లడించింది. ప్రజా రవాణాను బలోపేతం చేయడంతో పాటు మహిళలు, ప్రయాణికులు, కార్మికులకు మేలు చేసేలా అనేక సంస్కరణలు చేపట్టామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సంస్థను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి గుర్తుచేశారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 347.36 కోట్ల మంది మహిళలు ప్రయాణించారని, తద్వారా వారు రూ.12,167 కోట్ల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమయ్యాక ఆర్టీసీ బస్సుల ఆక్యుపెన్సీ రేటు 67శాతం నుంచి 89శాతానికి పెరిగిందని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 600 బస్సులకు మహిళలనే యజమానులుగా చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామన్నారు.పయాణికుల సౌకర్యార్థం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా టీజీఎస్ఆర్టీసీలో భారీగా కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. ఇప్పటివరకు 2,932 కొత్త బస్సులను కొనుగోలు చేయగా, అందులో 1,024 ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పటికే రోడ్డెక్కాయని చెప్పారు.

సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ టెక్నాలజీని ఇరాన్‌కు ఇచ్చిన రష్యా

న్యూయార్క్: ఇరాన్‌కు రష్యా సీక్రెట్‌గా సహకరిస్తున్నది.సూపర్‌సోనిక్‌క్రూయిజ్ మిస్సైళ్లను డెవలప్ చేసేందుకు ఇరాన్‌కు రష్యా సహకరిస్తున్నట్లు తెలిసింది. సీ430ఎల్ పేరుతో ఆ మిషన్ చేపట్టారు. పశ్చిమాసియా ప్రాంతంలో అమెరికా యుద్ధనౌకలను ఎదుర్కొనే రీతిలో ఆ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నారు. రష్యన్ ఇంటెలిజెన్స్ నుంచి లీకైన సమాచారం ఆధారంగాఈఅంచనావేస్తున్నారు.2023 లో ఈ ప్రోగ్రామ్ స్టార్ట్ య్యింది.

మిగతా 2 లో

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్ కు రాజ్‌నాథ్ ను ఆహ్వానించిన రేవంత్‌డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని విన్నపంరాష్ట్రంలో విమానాశ్రయాల విస్తరణపై రామ్మోహన్ తో చర్చించిన సీఎంఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్య అతిథిగా సీఎం ఆహ్వానించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భాగమైన డిఫెన్స్ ఎక్స్‌పోలో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వద్ద ప్రతిపాదించిన డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం పునరుద్ధరణ అంశాన్ని రాజ్‌నాథ్ దృష్టికి తీసుకెళుతూ.. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని, అవసరమైతే మరో 750 ఎకరాలు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.అనంతరం పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడితో సమావేశమైన రేవంత్ రెడ్డి... రాష్ట్రంలోని విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆదిలాబాద్, వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలని, కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రి గడ్డం వివేక్, ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, అనిల్ కుమార్ యాదవ్ తదితర నేతలు ఈ భేటీలలో పాల్గొన్నారు.

రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్2(తెలంగాణ మంజీరా): రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు

- ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వ పరిశీలన
- జలహారతి ఇచ్చి నీరు విడుదల చేసిన చంద్రబాబు

అనకాపల్లి,సెప్టెంబర్2 తెలంగాణ మంజీరా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అనకాపల్లి జిల్లాలోని పాయకరావు పేటలో పర్యటించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వను పరిశీలించి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసి జలహారతి ఇచ్చారు. ముఖ్యమంత్రికి సంప్రదాయ కోలాటంతో స్వాగతం పలికారు.పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీరు ఇస్తున్నందుకు సూచికగా పాయకరావుపేట వద్ద శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శిలాఫలకం వద్ద సీఎం చంద్రబాబు ఫొటోలు దిగారు.

మిగతా 2 లో

ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి..!

16లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్నందున, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో భాగంగా 2026 ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా జాబితాలో తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే నిర్దేశిత గడువులోగా సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, వద్ద క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేయాలని కోరారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు గడువు సెప్టెంబర్ 16 వరకు ఉందని తెలిపారు. అర్హత కలిగిన పౌరులు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు, వివరాల సవరణ తదితర అంశాలకు సంబంధించి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సంబంధిత ఇఆర్ వో వద్ద నిర్దేశిత విధానంలో సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా స్వీకరించిన క్లెయిమ్స్, అభ్యంతరాల జాబి తాలను ప్రజల సమాచారార్థం అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత ఇఆర్ వోలు ఈ జాబితాలను వారానికి ఒకసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేస్తారని పేర్కొన్నారు .జాబితాలో చేర్చిన ఏదైనా క్లెయిమ్‌పై అభ్యంతరం ఉన్న పౌరులు నిర్దేశిత విధానాన్ని అనుసరించి సంబంధిత ను సంప్రదించవచ్చని తెలిపారు. క్లెయిమ్ లేదా అభ్యంతరంపై సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తీసుకున్న నిర్ణయంపై సంతృప్తి చెందని వారు మొదటి అప్పీల్ అధికారిగా జిల్లా మేజిస్ట్రేట్ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, మొదటి అప్పీల్ అధికారి ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తి చెందని వారు రెండవ అప్పీల్ అధికారిగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన సమాచారం ప్రతి అర్హత కలిగిన పౌరుడికి

చేరేలా ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన చోట క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలను నిర్దేశిత గడువులోగా దాఖలు చేసుకుని ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

420 హామీల అమలులో వైఫల్యం బిఆర్ఎస్ పోరుబాట

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, 1000 రోజులు గడుస్తున్నా అనేక హామీలను అమలు చేయలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ, వాటి అమలు కోసం బీఆర్ఎస్ ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తుందని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలులో జరుగుతున్న వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు చేపడుతున్న ఏడు రోజుల పోరుబాట కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

ఆరు గ్యారంటీలు.. 420 హామీల అమలేక్కడ..?

కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ సమరశంఖం

కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా. కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ. ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ జిల్లా కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఈ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో చాలా వరకు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు ఆశలు కల్పించి, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు హామీ ఇచ్చిన పథకాలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు భరోసా, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలు, కార్మికులు ఇలా ఏ వర్గానికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం ఉందని విమర్శించారు. తెలంగాణకు మళ్లీ కేసీఆర్ నాయకత్వం అవసరం. కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష"లి అని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ రాజీ పడబోదని, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోకపోతే వారం రోజుల కార్యక్రమాలను మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో మరింత విస్తృతంగా నిరసనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, హకీమ్, డాక్టర్ శ్రీహరి, సునీల్, మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, చింత సాయినాథ్ , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,చక్రపాణి, విఠల్, ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు చీల మలన్న, చింతా గోపాల్ , శ్రవణ్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందేమోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

టీజీఎస్ఆర్టీసీలో 1500 కండక్టర్ పోస్టుల భర్తీ: మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలో మరో 2,200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు.ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగులకు రెండు పీఆర్సీలు, ఐదు డీఏలు అమలు చేశామని, ప్రస్తుతం ఒక్క డీఏ కూడా పెండింగ్‌లో లేదని స్పష్టం చేశారు. 1,424 కారుణ్య నియామకాలు చేపట్టడంతో పాటు, గతంలో సర్వీసు నుంచి తొలగించిన 244 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకున్నామని తెలిపారు. 4,538 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా, 1,000 డ్రైవర్, 743 శ్రామిక పోస్టుల నియామక ప్రక్రియ పూర్తయిందని, త్వరలో మరో 1500 కండక్టర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు.సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని, సీసీఎస్, పీఎఫ్ బకాయిలను గణనీయంగా తగ్గించామని మంత్రి వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, ఆర్టీసీ విలీన ప్రక్రియను యూనియన్ ఎన్నికల అనంతరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

హైదరాబాద్,సెప్టెంబర్2(తెలంగాణ మంజీరా)

:కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. ఢిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని అగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్ట్ ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు.

రైతులు, ఉపాధ్యాయులపై డీఎంకే పెట్టిన కేసులను ఎత్తివేస్తున్నాం : అసెంబ్లీలో సీఎం ప్రకటన

మొదటిపేజీ తరువాయి

సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు.ఆ సమయంలో రైతులు, ఉపాధ్యాయులపై పలు కేసులు నమోదు చేశారని, అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్లకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విజయ్ స్పష్టంచేశారు. కేసుల ఎత్తివేత నిర్ణయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని అభిప్రాయపడ్డారు. ఇదిలాఉండగా, 'నీట్' కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలని సీపీఐ, ఎన్‌ఎల్‌సీ ఆందోళనకారులపై కేసులను రద్దు చేయాలని పీఎంకే పార్టీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే ఆ డిమాండ్లపై టీవీకే ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎడమ కాలువ నుంచి అనకాపల్లి జిల్లా వరకూ వచ్చిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువ క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోదావరి జలాలను ఉత్తరాంధ్ర జిల్లాలకు విడుదల చేశారు. ఎడమ కాల్వ ద్వారా వదిలే నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళిక రచించింది.

స్థానిక ఎన్నికల్లో ఉనికి కోసం ఆరాటం జగన్‌పై మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి విమర్శలు

కర్నూలు,సెప్టెంబర్2(తెలంగాణ మంజీరా)

:వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోందని విమర్శించారు. వైసీపీ ఏ రోజు ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. బుధవారం కర్నూలు జిల్లాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ముందస్తు ఆలోచనతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ప్రజా సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పే దమ్ము ఉందా అని బీసీ జనార్దన్ రెడ్డి నిలదీశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి తో పట్టిసీమను పూర్తి చేసి ఆదుకున్నారని తెలిపారు.

సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ టెక్నాలజీని ఇరాన్‌కు ఇచ్చిన రష్యా

అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభం కావడానికి ముందే ఆ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్లు తెలిసింది.ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా రామ్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను డెవలప్ చేస్తున్నారు. ధ్వని వేగం కన్నా అధిక వేగంతో వెళ్లే క్రూయిజ్ క్షిపణులకు చెందిన ఇంజిన్లను ఈ టెక్నాలజీతో తయారు చేయవచ్చు. చాలా సున్నితమైన, వ్యూహాత్మక మిలిటరీ టెక్నాలజీని రష్యా బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అయితే అత్యున్నత స్థాయి రాజకీయ క్లియరెన్స్ లేకుండా ఈ ప్రోగ్రామ్‌ను చేపట్టడం సాధ్యం కాదు, అంటే దీనికి దేశాధ్యక్షుడి అనుమతి ఉండి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.ఇరాన్ స్వయంగా రామ్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను డెవలప్ చేసి, క్షిపణులను నిర్మించినట్లు ఓ రిపోర్టు ద్వారా వెల్లడైంది. ఆ టెక్నాలజీ రష్యా ఏమీ ఇవ్వలేదని అంటున్నారు. ఒకవేళ రామ్‌జెట్ టెక్నాలజీ ఇరాన్ వద్ద ఉంటే, అప్పుడు అమెరికా నౌకలకు ఇబ్బంది తప్పదని మిలిటరీ విశ్లేషకుడు జిమ్ లామ్సన్ తెలిపారు. అయితే రష్యాకు చెందిన ఆయుధ కంపెనీ రోసోబోరన్‌ఎక్స్‌పోర్ట్ సీ430ఎల్ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిసింది. రష్యా రాకెట్ డిజైన్ బ్యూరో ఎన్పీవో మషినోస్ట్రోయేనియా కూడా ఈ ప్రాజెక్టుకు సహకరించింది

నేపాల్‌లో భారీ వర్షాలు, వరదలు.. ఉప్పొంగుతున్న నదులు..!

సింధూలి జిల్లాలోని సన్ కోశీ నది, గూర్ఖా జిల్లాలోని బుధి గండకి నది, దడెల్దురా జిల్లాలోని మహాకాళి నదుల్లో నీటి ప్రవాహం ఆందోళనకరంగా ఉంది. ఈ నదుల్లో నీటిమట్టం మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు లమ్‌జంగ్ జిల్లాలోని మర్స్యంగ్ది నదిలో ప్రవాహం ఇప్పటికే ప్రమాదకర స్థాయిని దాటింది.నిన్న రాత్రి 11:15 గంటలకు భుకుందెబెసి వాటర్ లెవెల్ మానిటరింగ్ కేంద్రం వద్ద ఈ నది ప్రమాద స్థాయిని దాటినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ నదిలో నీటిమట్టం ఇంకా పెరుగుతూనే ఉందని, ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ పేర్కొన్నది. దాంతో నదీ పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పు ఎక్కువగా ఉందని హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రజలకు కీలక సూచనలు చేసింది.ముఖ్యంగా మర్స్యంగ్ది నది దిగువ ప్రాంతాల ప్రజలు వెంటనే అప్రమత్తం కావాలని కోరింది. నదీ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం రాజధాని ఖాట్మండు సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలు అధికారిక హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి..!

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ సమరభేరి నారా యణఖేడ్,

తెలంగాణ మంజీరా న్యూస్ :

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన 420 హామీలు కానీ ప్రజలకు మాత్రం నెరవేరని హామీలు, పరిష్కారం కాని సమస్యలు ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన మరోసారి పోరుబాట పట్టింది. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ఇచ్చిన హామీలను పక్కనపెట్టి కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నారాయణఖేడ్ గడ్డపై బీఆర్ఎస్ సమరభేరి మోగింది. బుధవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తారు. ఇది కేవలం ధర్నా కాదు ప్రజల ఆక్రోశానికి ప్రతిరూపం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.. రైతులకు న్యాయం చేయాలని. యువతకు ఉద్యోగాలు కల్పించాలని, మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని, నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి మర్చిపోవడం కాదు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలిప్రజలను మభ్యపెట్టడం కాదు ప్రజలకు జవాబుదారీగా పాలన అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ నారాయణఖేడ్ ప్రజల గొంతుకగా నిలుస్తూ మహారెడ్డి భూపాల్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం కానుంది 420 హామీలు అమలు చేయాలి ప్రజలకు న్యాయం చేయాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ప్రజలకు సమాధానం చెప్పాలిఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల శకుని పాలనకు కేరాఫ్ రేవంత్ సర్కారు..?

కాంగ్రెస్ 420 హామీల అమలులో ప్రభుత్వం విఫలం..!

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఫైర్ పటాన్ చెరు,

తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ ప్రభుత్వ దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల పోరుబాటలో భాగంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. తొలి రోజు నిరసన ర్యాలీ, 420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన, బాకీ హామీల కార్డుల పంపిణీ నిర్వహించారు. 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల హామీని 1000 రోజుల దగా అన్న చందాన హామీలు అమలు చేయలేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీల వైఫల్యం విషయంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల పోరు బాట కార్యక్రమంలో భాగంగా తొలి రోజు గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ,420 హామీల వైఫల్య ఫ్లెక్సి ప్రదర్శన చేయడం జరిగిందిని తెలిపారు. 22ఏ నిషేధిత జాబితాలో ఎలాంటి వివాదాలు లేని భూములను చేర్చి పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రధానంగా లేవనెత్తి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని, ప్రతి గ్రామం, వార్డు, డివిజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి హామీలను వెంటనే అమలు చేసేలా పోరుబాటను విజయవంతం చేయాలని మెట్టు కుమార్ యాదవ్ ప్రజలను కోరారు.

జోగిపేటలో బిఆర్ఎస్ భారీ ర్యాలీ..!

వెయ్యి రోజుల పాలనలో అభివృద్ధి శూన్య

మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అందోల్

తెలంగాణ మంజీరా న్యూస్ :

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన నిరసన ప్రదర్శన చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఎండగడుతూ ఏకంగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీ బ్యానర్‌తో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి రోజుల పాలనలో పథకాలు సక్సెస్..!

ఏం చేసిన పేదల అభివృద్ధి పైనే కాంగ్రెస్ దృష్టి సంక్షేమ పథకాలపై చర్చకు బిఆర్ఎస్, బీజేపీ సిద్ధమా..?

కాంగ్రెస్ ప్రతీ ఊరికి...బస్తీ కి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం గ్రామాలలో చర్చకు సిద్ధమా..!

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు అవుతుందని, కాంగ్రెస్ కార్యకర్తల అందరి కష్ట ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.గత ప్రభుత్వంలో స్వేచ్ఛ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డిన తర్వాత స్వేచ్ఛ స్వతంత్రం వచ్చింది.సెక్రటేరియట్ లోకి సామాన్య జనాలకు ఎంట్రీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా బతకాలని జనాలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో ఎన్నికల ముందు మేనిఫెస్టో ప్రకటించాం.. మేము అధికారం లోకి రాగానే మహిళలకు ఉచిత బసు, 200 యూనిట్ల కరెంట్, ఫ్రీ,పేదలకు సబ్సిడీ గ్యాస్,సన్నబియ్యం, రేషన్ కార్డు ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలను కనుమరుగు చేసిందని, ఈ విషయాన్ని ప్రజలంతా గమణిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 లక్షలు ఫ్రీ గా చికిత్స చేసుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీ, రైతు బంధు ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, వెయ్యి రోజులలో పాలనపై కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉందని, బిఆర్ఎస్ పార్టీ సిద్దంగా ఉందా అని ప్రశ్నించారు..? రాష్ట్ర విభజన చేయాలని, విద్యార్థుల బలిదానం చూసి తెలంగాణ

ఇచ్చిందని, సోనియా గాంధీయేనని వివరించారు. ప్రజలు చేసిన ఉద్యమాన్ని కేసిఆర్ కుటుంబం దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి ఎందుకు చేయలేదు..దీనికి కెసిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అమలు చేసిన పథకాల మీద చర్చ కు రెడీ..ఉచిత బస్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200యూనిట్ ల కరెంట్ ఫ్రీ మీద మీరు చర్చ రెడీనా..? సిరిసిల్ల, సిద్దిపేట లో మేము చర్చ కు రెడీ మేము రెడీ నా.. బస్ ప్రయాణం చేద్దామని, సన్నబియ్యం,200 యూనిట్ ల కరెంట్ వీటిపై మేము చర్చ కు రెడీ అని, మీరు ఎప్పుడూ పది కాలాల పాటు ప్రతి పక్షం లోనే ఉండాలని, కేసీఆర్ పుణ్యమాని రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిందని తెలిపారు.

రెడ్డిపల్లి పిహెచ్ సిని ఆకస్మిక తనిఖీ..!

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.గణేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది అటెండెన్స్ రిజిష్టర్ ను పరిశీలించారు. ఓ.పి. రిజిష్టర్, ఫార్మసీ రూం, ఐ.ఎల్.ఆర్, వ్యాక్సిన్ లను పరిశీలించారు. నెలవారీ ఆశ మీటింగ్ లో పాల్గొని మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఎన్.సి.డి ప్రోగ్రాం ఆన్ లైన్, ఆఫ్ లైన్ రికార్డులు, రిజిష్టర్ లలో నమోదు, సీజనల్ వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్స్ లను అశ్రద్ధ చేయక లాబోరేటరి పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలని, మందులు సరిపడా పి.హెచ్.సి.లో అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డా.రఘు వరణ్, డెమో అన్వర్, సి.హెచ్.ఓ, హెల్త్ సూపర్వైజర్, పి.హెచ్.సి. సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలన వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని 13వ వార్డులో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్ పరిశీలించారు. 13వ వార్డులో 41 మంది తమకు సంబందించిన పత్రాలు వెంటనే ఇవ్వాలని, అలాగే 169 మందికి పేర్లు సరిగా రానందున వారు కూడా తమ పత్రాలను వెంటనే బిఎల్ ఏ, బిఎల్ ఓ లకు అందించి ఫోటోతో పాటు సంతకాలు చెయ్యాలని సూచించారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ పలు సూచనలు ఇచ్చారు. బిఎల్ ఓ రేణుక, ఇతర వార్డ్ కౌన్సిలర్లు, వార్డ్ సభ్యులు, ప్రజలు పాల్గొని తమ ఓటు కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో పేర్లు నమోదు చేసుకోవాలి..!

నోటిసులు అందుకున్న ఓటర్లు పేర్లు సరి చేసుకొండి

బిఎల్ లో మల్లమ్మ, మాణెమ్మ

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండలంలోని రాయిపల్లి (డి) గ్రామపంచాయతీ ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియలో భాగంగా బిఎల్ వో మల్లమ్మ, మాణెమ్మ ఓటర్ల మాచింగ్, మిస్ మాచింగ్ లో పేర్లను సరి చేస్తున్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సందిగ్ధపడవలసిన పని లేదని, ఫారాలను, కావలసిన ధృవపత్రాలు బి ఎల్వోలకు అందించి సహకరించాలి అన్నారు. మ్యాచింగ్, మిస్ మ్యాచింగ్ నిర్వహించి బిఎల్ఓ లు ధ్రువీకరించి ,ఆన్లైన్ లో పొందుపరుస్తారు. కేటాయించిన సమయంలోపు ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఇందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. బిఎల్ ఏలు బీరప్ప, చిరంజీ విరెడ్డి, విజయ్ లు సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ ధర్నా..!

ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ధర్నాలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తూ '420 మోసాలు' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడటం, ప్రజల గొంతుకగా నిలవడం బిఆర్ఎస్ పార్టీ బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీల అమలు జరిగే వరకు బిఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి తీసుకువచ్చేందుకు మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్‌రెడ్డి, నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, తంజిం, సీనియర్ నాయకులు నామా రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, జహీరాబాద్, కోహీర్ కౌన్సిలర్లు బొగ్గుల సంగమేశ్వర్, నరసింహరెడ్డి, సురేష్, ఖలీమ్‌తో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యూసీపీఏ మెదక్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక..!

ఏకగ్రీవంగా కమిటీ సభ్యుల ఎంపిక

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మెదక్‌లో బుధవారం నిర్వహించిన యూనివర్సల్ చర్చి పాస్టర్స్ అసోసియేషన్ యూసీపీఏ సమావేశంలో మెదక్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూసీపీఏ చైర్మన్ రెవ. సంజీవరావు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.నూతన కమిటీకి అధ్యక్షుడిగా జోసెఫ్ పాల్ మెదక్, ఉపాధ్యక్షుడిగా రాజ్ కుమార్ తూప్రాన్, ప్రధాన కార్యదర్శిగా థియోడర్ పెద్దశంకరంపేట, సంయుక్త కార్యదర్శిగా సొలొమోను రాజు చిన్నశంకరంపేట, లిలికోశాధికారిగా లక్ష్మన్ పాల్ నర్సాపూర్ లో లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే అడ్వైజర్ కమిటీ సభ్యులుగా స్వామిదాస్, పాల్ సుధాకర్, రెవ. సత్యానందం, రెవ. జెకర్య, రెవ. జ్ఞానరాజ్, కరుణాకర్, సుధాకర్, ఫ్రాన్సిస్ జగన్, కాంతారావు తదితరులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో మెదక్ నియోజకవర్గ అధ్యక్షుడు డేవిడ్ రాజు, నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభుదాస్, వివిధ కమిటీల సభ్యులు, మండల కమిటీల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, సీఎస్ఐ పాస్టర్లు, జిల్లా పరిధిలోని పాస్టర్లు యోహాను, దేవదాస్, ఎలీషా, సామెల్ బెనహర్, జోయేల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం..! రోగులకు నాణ్యమైన వైద్య సేవలు

17న నర్సింగ్, హాస్టల్, మెడికల్ కళాశాలలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభం సింగూర్ కాలువల లైనింగ్,

కట్ట మరమ్మత్తు పనుల్లో వేగం పెంచాలి..! మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లాలో వైద్య, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), నర్సింగ్ కళాశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అవసరమైన పరికరాలు, నిర్వహణ, పెండింగ్ పనులు, భవిష్యత్ అవసరాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, గర్ల్స్, బాయ్స్ హాస్టళ్లలో అవసరమైన సౌకర్యాలు, పరికరాలు, చేపట్టాల్సిన అదనపు పనులపై కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసానికి అనుకూలమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. జీజీహెచ్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, వాటి నిర్వహణ, భవన నిర్వహణ, రోగుల సంరక్షణ, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణను మంత్రి అడిగి తెలుసుకున్నారు. జీజీహెచ్ భవన నిర్వహణ, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ నిర్వహణ, మెడికల్ కళాశాల శానిటేషన్, సెక్యూరిటీ, ఎస్‌టీపీ నిర్వహణ, పీజీ గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. మెడికల్ కళాశాల, జీజీహెచ్ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న అన్ని ఏజెన్సీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పనుల నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని వైద్య పరికరాలకు సంబంధించిన పూర్తి వివరాలు, వాటి పనితీరు, వినియోగం, మరమ్మతులు, అవసరమైన అదనపు పరికరాలపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు నిరంతరాయంగా, నాణ్యతా ప్రమాణాలతో అందించాలని సూచించారు. సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలల అభివృద్ధి పనులు, నర్సింగ్ హాస్టళ్ల పురోగతి, విద్యార్థుల సంఖ్య, టీచింగ్ ఫ్యాకల్టీ, అవసరమైన పరికరాలు, వసతి సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 17న సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, నర్సింగ్ హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులతో సింగూర్ ప్రాజెక్టు పరిధిలోని కాలువల లైనింగ్ పనులు, కట్ట మరమ్మతులు, ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో, డెడ్ స్టోరేజ్, సగటు నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, పూర్తయిన పనులు, ఇంకా అవసరమైన నిధులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. కాలువల లైనింగ్, కట్ట మరమ్మత్తు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ఆస్తులు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సంరక్షించాలని సూచించారు. కాలువల పరిరక్షణకు అవసరమైన చర్యల్లో భాగంగా పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. కాలువల పనులు, అవసరమైన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, మెడికల్ , నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

22ఏ భూములపై ఎంపీల గర్జన..! మహాధర్నా బీజేపీ ఎంపిలు, నాయకులు

రైతులకు పూర్తి హక్కులు కల్పించాలి నర్సాపూర్,

తెలంగాణ మంజీరా న్యూస్ :

22ఏ నిషేధిత భూముల సమస్యల పరిష్కారం కోసం నర్సాపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పలువురు రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 22ఏ జాబితాలో ఉన్న రైతుల భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై రైతుల సమస్యలపై గళం విప్పారు. 22ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటం వల్ల రైతులు తమ భూములను విక్రయించుకోవడం, రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి వారికి పూర్తి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రైతుల సమస్యలపై ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 7వ తేదీ నుంచి 22వ తేదీ వరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, పెద్ద ఎత్తున సంతకాలు సేకరించి ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 22న నర్సాపూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. 22ఏ నిషేధిత భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ నెల 22న జరగనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి నారాయణ ఖేడ్

తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్పష్టం చేశారు.
బుధవారం మానూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే విస్తృతంగా సమీక్షించారు. రైతుల సంక్షేమం, గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు, విద్య, వైద్య సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి, గృహావసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయడంతో పాటు గతంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సర్పంచులు తమ గ్రామాల పరిధిలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులే మూలస్తంభాలని పేర్కొన్నారు. వారిద్దరూ పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తాయని తెలిపారు. మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీచ్చారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్,మండల స్థాయి అధికారులు, ప్రజాప్ర తినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :



మాజీముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మి రాజు యాదవ్ నివాళులర్పించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా నాయకులు, పార్టీ సభ్యులు వైఎస్ఆర్ వారసత్వాన్ని, ఆయన సంక్షేమ కార్యక్రమాలను స్మరించుకున్నారు. 17 ఏళ్ల వర్ధంతి: 2009లో జరిగిన ఘోరమైన హెలికాప్టర్ ప్రమాదంలో వై.ఎస్.ఆర్. మరణించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అయన పేదలకు చేసిన అనేక మేళ్లులను తలచుకుని పేదల పెన్నిది అని పొగిడారు. ఈ కార్యక్రమంలో , కౌన్సిలర్ సుధీర్ గౌడ్ , దావూద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్, రషీద్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. కోసమేరుపు ఏమిటంటే జిల్లా నాయకులు, నియోజకవర్గం బడా నాయకులు రాకపోవడంతో ప్రజలు విమర్శిస్తున్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పథకాలు వెయ్యి రోజుల పాలనపై కాంగ్రెస్ సిద్ధమే

బిఆర్ఎస్ సిద్ధమా..?

టిజిఐసిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

యువతకు ప్రాధాన్యత ఇస్తూ 70 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించి, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని టిజిఐసిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు పేదలకు పంచిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోందని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి అయిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనను పూర్తి చేసుకుందన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగుతోందన్నారు. మరో రెండేళ్లలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యత చేపట్టిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే కాకుండా మహిళలను బస్సులకు యజమానులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పెట్రోల్ బంకుల నిర్వహణ, పావలా వడ్డీ రుణాలు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ చీరలను మహిళలు ఎంతో సంతోషంగా స్వీకరిస్తున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేరని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటికి పైగా రేషన్ కార్డులు మంజూరు చేసి పేదలకు ఆహార భద్రత కల్పించిందని ఆమె తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆర్. కిరణ్ గౌడ్, సీనియర్ నాయకుడు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో ఇంకుడు గుంతలపై అవగహన..!

మునిపల్లి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని బోడిశెట్టిపల్లి గ్రామంలో విబిజీ రాంజీ ప్రోగ్రాంలో భాగంగా మొదటి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ పోటిగారి మల్లేశ్వరి ఉప సర్పంచ్ కుమ్మరి బస్వరాజ్ సెక్రటరీ శ్వేత ఫీల్డ్ టి ఏ మైబు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఇండివిజల్ వర్క్స్ గ్రూప్ వర్క్స్ గురించి వివరించి చెప్పారు ఫారం ఫండ్స్ ఇంకుడు గుంతలు డ్రైవర్ ఎంట్రెన్స్ అనేక పనుల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బాబర్ కూడా పనుల గురించి వివరించారు అలాగే గ్రామ పెద్దలు పాల్గొన్నారు

పాఠశాలల ఆకస్మికంగా తనిఖీ..! మండల విద్యాధికారి శంకర్

సదాశివపేట, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండలంలోని నాగులపల్లి, కొనాపూర్, అరూర్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి శంకర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ కి సంబంధించిన అంశాలు, రికార్డుల నిర్వహణ, అలాగే ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా చేపట్టిన రెమిడియేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. నాగులపల్లి పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. కొనాపూర్, అరూర్ పాఠశాలల్లో బోధన చేస్తున్న ఉపాధ్యాయుల బోధనా తీరును ప్రశంసించారు. అరూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, గుడ్లు, రాగి జావా తప్పనిసరిగా అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎన్ శంకర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని, ఎఫ్ ఎల్ ఎన్ అమలులో సంగారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ, పద్మ, కృష్ణవేణి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.